నా విషయంలోనే ఒకదానిని పంపిస్తే ఆ అమీన్ ఏమి రిపోర్టు చేశాడంటే, "నేను కరణాన్ని, గ్రామ అధికారిని విచారిస్తే, వారు వెయ్యి, రెండు వేలని చెప్పారు. అయితే నేను పరస్పరంగా విచారించగా ఇది నాలుగువేల రూపాయలు అవుతుంది" అని వ్రాశారు. పరస్పరంగా ఎవరిని విచారించారు? పరస్పరంగా చెప్పేవారు ఎవరు? వారిదగ్గర స్టేటుమెంటు లేదు ఏమీ లేదు. అమీన్‌గారు మాత్రం ఇది నాలుగువేలు చేస్తుందని వ్రాశారు. "వారు చెప్పింది ఆధారంకాదు, గ్రామ అధికారులు చెప్పినదీ సరైనదని" కోర్టులో చెప్పి, ఆ విషయాన్ని సరి చేసుకోవటానికి నాకు చాలా కష్టమైనది. ఈ ప్రకారంగా, యీ మార్కెట్ వేల్యూ అన్నదానికి ఏ విధమైన స్టాండర్డు లేదు. ఈ మార్కెట్ వేల్యూ ప్రదేశ ప్రదేశానికి మారుతూంటుంది. కాలాన్ని అనుసరించి మారుతుంటుంది. ఈ దినము ఉన్న మార్కెటు వేల్యూ రేపు లేదు. మార్కెట్ వేల్యూ నిర్ధారణ చేసేవారు ఫలానావారని ఏర్పరచలేదు. ఆ నిర్ధారణ చేసేవారు కేవలం చాలా స్వల్పంగా సంపాదించే నౌకర్లుగా ఉన్నారు. కాబట్టి ఆంధ్రప్రాంతంలో మార్కెట్ వేల్యూమీద ఫీజు వేయటం అన్నది చాలా కష్టముగా ఉన్నది. ఇది వ్యాపించి టాక్సుమీద వేస్తే బాగుంటుంది. ఇదివరకు టాక్సుకు 20 ఇంతలు అని ఉన్నది. ఇప్పుడు

గవర్నమెంటు వారికి ఎక్కువ డబ్బు కావాలంటే, ఆ 25 ఇంతలను 30 ఇంతలు చేయండి, 35 ఇంతలు చేయండి అందుకు మాకు ఆక్షేపణ లేదు మద్రాసు రాష్ట్రంలో 35 ఇంతలు వేస్తున్నారు ఇంకా జాస్తిగా డబ్బు గవర్నమెంటుకు కావాలంటే 40 ఇంతలు చేయండి ఇది తెలిసిన పద్ధతి ఆంధ్రప్రాంతంలో కూడ జమీందార్లు పోయారు మొత్తం అంతటికీ, ఒకే రకమైన టాక్స్ నిర్ధారణ అయినది కాబట్టి, మార్కెట్ వేల్యూమీద కాకుండా టాక్స్‌మీద ఫీజు వేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను ఈ విషయాలు మా అనుభవము మీద చెబుతున్నాను ఇది ఆంధ్రప్రాంతములోని అనేకుల యొక్క అభిప్రాయము తెలంగాణాలో మార్కెట్ వేల్యూమీద, ఆంధ్రలో మార్కెట్ వేల్యూమీద ఒకే విధంగా ఫీజు లేక పోయినా, ఇప్పుడు ఈ బిల్లును పూర్తిగా సవరించి మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తించేటట్లు చేయవచ్చును మార్కెట్ వేల్యూమీద కాకుండా టాక్స్‌మీద ఫీజు వేయవచ్చును కావాలంటే, ఆంధ్ర ప్రాంతములోని టాక్స్‌మీద ఎక్కువ ఫీజు వేయవచ్చును తెలంగాణా ప్రాంతములోని టాక్స్ మీద తక్కువ వేయవచ్చును దానివల్ల మనకు నష్టము లేదు

తరువాత ముఖ్యమైన విషయము రిట్స్ గురించి రిట్స్‌కు ఇదివరక ఆంధ్ర ఏరియాలో 20 రూపాయలు ఉండేది తెలంగాణాలో 2 రూపాయలు ఉండేది రిట్స్‌ను మనం విశేషంగా ఎలవ్ చేయాలా, లేక తగ్గించాలా అన్నది మనం ఆలోచించాలి రిట్స్‌కు 20 రూపాయలు ఉన్నప్పుడు అనేకమంది ప్రతి చిన్న విషయానికి రిట్స్ పడేయటంవలన, మన హైకోర్టు జడ్జీల కాలము వృథా కావటము జరిగినది కాబట్టి రిట్స్ తగ్గించటము మంచిదే అయితే రిట్స్ 20 రూపాయలు ఉండాలా ? 100 రూపాయలు ఉండాలా, 2 రూపాయలు ఉండాలా, 100 రూపాయలు ఉండాలా అన్న విషయం సెలక్టు కమిటీలో చర్చించి ఏదో ఒక తీర్మానము చేస్తే మంచిది

మిస్టర్ స్పీకర్ —ఇదివరకు తెలంగాణాలో చాలా రిట్స్ వేయటం ఉన్నదా ?

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు —నాకు తెలియదు ఇప్పుడు వ నమందిరము వచ్చిన తరువాత, రిట్స్ వేయటము జాస్తి కావచ్చును కాబట్టి రిట్స్ తగ్గించటము మంచిదని నా అభిప్రాయము కేవలము స్వల్ప విషయములపైన కూడ రిట్స్ వేసి, హైకోర్టు జడ్జీల కాలము వృథా చేయకుండా చూడటము అవసరమని నా అభిప్రాయము

ఈ కోర్టు ఫీజు యాక్ట్‌లో ఇంకా అనేకమైన విషయాలు వున్నవి కాబట్టి యీ బిల్లును సెలక్టు కమిటీకి పంపి, దీనిని ఆంధ్రప్రదేశ్ అంతటికీ అన్వయించేటట్లు, మార్కెట్ వేల్యూమీద కాకుండా టాక్స్‌మీద ఫీజు వేసేటట్లు మార్పు తీసుకు రావలసి వున్నది అందుచేత యీ బిల్లును సెలక్టు కమిటీకి పంపితే చాలా మంచిదని తెలియజేస్తున్నాను

Sri V K Naik Mr Speaker, Sir, it has been said that whenever tax proposals come, the opposition rises to give their opposition It is not with that view that we give our observations on the Bills Though not a lawyer myself, but by experience of courts bills and court fees, we can say that the enhancement of the court fees may be deferred for some time

at least till we have integrated all the laws of Andhra and Telangana When a statement has been made categorically that there would be no increase on the revenue side, it would be worth deferring consideration of this Bill for some more time

Referring the Bill to a Select Committee would mean finalising the Bill, so that we could reduce the amendments that might otherwise be brought into the House I, therefore, plead that, as has been correctly argued by my predecessor that Telangana has been often and often going into the stream of increased taxation from Sales tax onwards to stamp-fees on the Revenue side, this Bill should be deferred for the present Psychologically at least, to bring a change in the minds of the Telanganites, let us hvae a sympathetic attitude I suggest that the Government should defer the Bill for the present and later come with an intergrated Bill so that there will be no such psychological repression or depression which the Telanganites are now feeling It is from the Psycholo gical point of view tht I appeal to the Government to defer this measure

Mr Speaker —Does the hon Member want that the Bill should be referred to the Select Committee or not ?

Sri V K Naik —I suggest that the Bill for the present be referred to Select Committee

డాక్టర్ బి గోపాలరెడ్డి—అధ్యక్షా! నేను చెప్పబోయేది సభ్యులు మాట్లాడిన దానికి జవాబు కాదు లా మంత్రిగారు కూడా మాట్లాడవచ్చు

ఇప్పుడు ఈ బిల్లును గురించి ఎక్కువ చర్చించ వలసిన అవసరము లేదనుకుంటాను ఈ బిల్లును గురించి మాట్లాడేటప్పుడు సభ్యులు చాలామంది దీనిని Public opinion కు పంపితే మంచిది అన్నట్లుగా మాట్లాడారు ఏదైనా Social Legislation, Bigamy Hindu Society, Dowry system వంటి వాటిని గురించి Legislation pass చేయదలచినప్పుడు Public Opinion సేకరించడము అవసర మేమోకాని, ఇలాంటివాటికన్నింటికిని Public opinion అవసరము లేదని అనుకుంటాను ఇది మామూలుగ జరిగే చట్టాలలోదే గనుక దీనికి Select Committee ని వేస్తే Public opinion సేకరించవలసిన అవసరములేదు ఈ బిల్లు సందర్భములో కొంతవరకు దీనియొక్క

పూర్వ చరిత్ర చెప్పాలంటే తెలియజేస్తే మంచిదని నా ఉద్దేశ్యం 1949వ సంవత్సరంలో మద్రాసు గవర్నమెంటు వారు ఒక Special officer ను appoint చేశారు ఆయన పేరు డేవిడ్ ఆయన అక్కడ Home Department లో ఉండేవారు ఈ చట్టాలు 1872, 1859 ఆనాటినుంచి కూడ ఎలాంటి amendments లేకుండానే ఉంటూ వచ్చింది ఇలాంటివి ఇంకా చాలా యాక్టులు ఉన్నవి చాలా కాలముగా దీనిని amend చేస్తే బాగా వుంటుందని అనుకున్నారు ఇప్పటివరకు 1949వ సంవత్సరములో యీ David అనే ఆయనను Special officer గా వేశారు ఆయన కొన్ని మాసముల లోనే ఒక రిపోర్టును తయారుచేసి ప్రభుత్వానికి ఇచ్చారు ఆ తరువాత దీనిని సమగ్రమైన యాక్టుగా తయారు చేయటానికి మద్రాసు Legislature కు పెట్టబోయే లోపల తరువాత ఆంధ్ర రాష్ట్రము వచ్చిన తరువాత దీనిని మరల పరిశీలించడము జరిగింది ఆ పరిశీలన చేసేటప్పుడు మన Indian constitution కు అనుగుణంగా ఏమేమార్పులు చేయవలసి యున్నదో అన్నీ ఆలోచించి ఒక బిల్లును తయారు చేయడము జరిగినది అప్పుడు దానికి ఒక Select Committee ని గూడ వేశారు అప్పటి ఆంధ్ర ఎసెంబ్లీలో ఉన్న చాలామంది మెంబర్లు ఇప్పుడు ఇక్కడ కూడ ఉన్నారు వీరు చాలామంది ఆ సెలక్టు కమిటీలో మెంబర్లు అయితే ఈ కమిటీకి ఒక ప్రత్యేకత ఉన్నది ఈ కమిటీలో ఉన్నవారు ఎవరో ఒకరో ఇద్దరో తప్ప తక్కినవారందరు లాయర్లు సుమారు 14, 15 మంది లాయర్లుగా ఉన్నవారే అప్పుడు దీనిని ఆ సెలక్టు కమిటీలో ఆలోచించి చివరికి 1953 మార్చి నెలలో దీనిని చట్టము చేయడం జరిగింది కాబట్టి యిది ఇప్పుడో ఏనాడో జరిగిన చట్టం కాదు ఇది pass అయినప్పుడు ఏ 10, 15 లక్షలో ఆదాయము వస్తుందని అంచనా వేశారు కాని అనుకున్నంత రాలేదు నావద్ద దీనికి సంబంధించిన లెక్కలు గూడ ఉన్నవి సంవత్సరము సంవత్సరమునకు లెక్కలు ఉన్నవి ఆంధ్రప్రదేశ్ కు వచ్చినప్పటినుంచి కూడ యీ Judicial Stamps మీద ప్రభుత్వానికి ఎంతవస్తున్నది కూడ లెక్కలు సేకరించాను నావద్ద వున్నవి ఆ లెక్కల ప్రకారము మేము అనుకున్నదానికంటె తక్కువే వచ్చింది అంతకుముందు లెక్కలు చూస్తే, యీ యాక్టు ఆంధ్రలో pass ఐనప్పటి నుంచి వచ్చినదానికంటె కూడ తక్కువ సొమ్మే వచ్చింది అందువల్ల ఈ బిల్లును తెలంగాణాకు కూడ అన్వయింపజేస్తే, దీనివల్ల ఆదాయము వస్తుంది ఏ పదిలక్షలో వస్తుందని ఆలోచించి ఈ బిల్లు తెచ్చారని అనుకోవడము న్యాయముకాదు ఉద్యోగస్థుల అభిప్రాయములో గూడ ఈ రెండు ప్రాంతాలలో ఉన్న యాక్టులు రెండింటిని గూడ ఎప్పటికైనా సమన్వయ పరచవలసిందే కదా, అని ఈ బిల్లును తెచ్చాము కాని, దీని మీద లక్షల, వేలు వస్తుందని కాదు

Sri Gopal Rao Ekbote —What is the exact amount the Government expect to get by this increase? In writ petitions there is admittedly an increase The Government will certainly get some amount But what is the exact amount the Government gets?

Dr B Gopala Reddy —With regard to writs of course there is certainly an increase It is obvious and it is evident But what exactly the government is likely to get, we have not been able to compute, because we do not know how many writ petitions are going to be filed after 1 4 58 But it is merely a guess work, if we work out how much money we are likely to get After all there is no question of 10 lakhs, or 15 lakhs or things like that, and it is also likely to fall in certain cases

ఇప్పుడు తెలంగాణాలో ఎంత కోర్టుఫీజుక్రింద వస్తున్నది, ఆంధ్రలో కోర్టుఫీజుక్రింద ఎంత వస్తున్నది, ఒక Comparative statement తయారు చేయించాను అదీ ఇప్పుడు నావద్ద ఉన్నది దానిని చూస్తే చిన్న suits చిన్న మొత్తాలకు వున్నవి పెద్ద మొత్తముల లోనికి పోయిన కొద్దీ, అంటే 50 వే. 70 వే. లక్ష ఆపై మొత్తాల దాకా పోతే ఆంధ్రలో కొంచెము ఎక్కువగా వున్నది తెలంగాణాలో తక్కువ వున్నది 50 వేల లోపల చిన్న మొత్తముల విషయములో ఇక్కడికి, అక్కడికి అట్టే తేడా లేదు ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి ఏదో ద్రవ్యము వస్తుందని దీనివల్ల తెలంగాణామీద పెద్ద భారము పడుతుందని ఏమీ కాదు హైకోర్టులో కొన్ని writs మాత్రము ఉన్నవి నిజమే అది వేరే విషయము It is a deffnite matter of policy ఆ writs విషయములో 50 వేలకో 20 వేలకో, 100 వేలకో వేసి వుండవచ్చును ఈ writs కు ఇంకా తక్కువ వుండాలా అని అనుకుంటే, ఇక చీటికీ మాటికీ, ఒక writ అంటే రెండు రూపాయలేగా స్టాంపు, writ వేద్దాము అని ప్రతి దానికి ఏ కలెక్టరుమీదనో ఒక writ petition వేసుకుంటూ పోతే, ఇక High Court Judges యొక్క time అంతా ఈ writs తోనే సరిపోతుంది అది వేరే విషయము అనుకోండి కాబట్టి ఈ Act యొక్క ఉద్దేశ్యము ఏమిటంటే, రెండు చోట్లలోని ఫీజులను సమన్వయము చేయాలనేగాని వేరే ఏమీ కాదు అంతే కాని దీనివల్ల ఎక్కువగ డబ్బు వస్తుందని కాదు తెలంగాణామీద పెద్ద భారమువేయాలని కాదు నిజానికి, కర్నూలులో దీనిని ప్యాసు చేసిన తరువాత, దీని ద్వారా వస్తుందని ఆశించిన ద్రవ్యము తగ్గిపోగా, ఇదివరకు వస్తున్నటువంటి డబ్బు కూడ రాలేదు

"Plaints, written Statements, pleading a set off, or Counter claim or Memorandum of Appeal presented to any Court when the amount on the value of the subject matter is in dispute the court fee Rs 5

Value of the Property Rs	Andhra Rs			Telangana Rs		
5	0	9	0	0	8	0
100	11	4	0	11	3	0
1,000	112	8	0	112	7	0
5,000	412	8	0	412	7	0
6,000	487	8	0	472	7	0
10,000	787	8	0	712	7	0
50,000	2,387	0	0	1,762	0	0

ప్రాంతాలో కొద్ది తేడా వుంటున్నది, యీ హాఫ్ కరెన్సీని Indian Currency లోకి మార్చేటప్పుడు ఎంత పెంచ వరకు ఒక చోట difference కనబడుతున్నది ఎందు పెంచాల పైకి పోయే కొద్ది తేడా జాస్తిగా ఉన్నది 10 వేలకు ఇరవై వేలకు మధ్య లక్ష లోగా తేడా లేదు యాభై వేలకుపైన, లక్ష ఆపైన వ్యాజ్యము వేసుకునేవారికి కొంచెం ఎక్కువ పడవచ్చునుగాని, యిప్పుడు యీ బిల్లు ద్వారా ప్రభుత్వము పెద్దగా ద్రవ్యము ఆర్జించదల్చినది ఏమీ లేదు ఈ బిల్లు అక్టోబరు 16 వ తేదీన గెజెట్ లో పబ్లిషు అయినది అదీగాక యిప్పటికి నాలుగు నెలలు కావచ్చింది ఇప్పటికి దీనిని అందరుచూచే ఉంటారు వారు కూడ చూచే ఉంటారు కేవలం ఒక్క ద్రవ్యం కొరకు కాకుండా, Co ordinated legislation రావాలనే ఉద్దేశ్యంతోను, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల లోని రేట్లు సమన్వయం చేయాలని ఈ బిల్లు తేవడమేగాని, ఎక్కువగా ధనము సంపాదించ వలెనని కాదు ఇంతవరకు Sales Tax విషయము ఏకము అయింది Motor Spirit విషయంకూడ ఏకం అయింది Motor Spirits కు అక్కడ 0–6–0 అయితే, ఇక్కడ కూడ 0–6 0 అయింది Diesel Oil కు అక్కడ మూడు అణాలు ఉంటే, ఇక్కడ కూడ మూడు అణాలు అయింది Entertainment Tax ను కూడ రేపు మీరు ఆమోదించబోతున్నారు ఈ విధముగ ఒకటి తరువాత ఒకటి ఏకం చేసుకుంటూపోతే మంచిది Revenue కు సంబంధించినంతవరకు ఇక్కడ 164 యాక్టులు ఉన్నవి ఈ యాక్టులను గురించి ఏమిచేయాలి అన్న విషయము Revenue Board లోను Revenue Department లోను ఆలోచిస్తున్నారు ఈ యాక్టుల విషయములో ఏది Co ordinate గా చేయాలి, ఏదిఎట్లా అన్నది, 'లా' డిపార్టుమెంటువారు కూడ ఆలోచిస్తున్నారు దీని విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతున్నది కనుక దీనికి వేరే Law Commission ను ఏర్పాటుచేయనక్కర లేదనుకుంటాను మా Sales Tax Department కు సంబంధించినంతవరకు మార్చి నెల 31 వ తేదిలోపల ఆ ప్రాంతానికి, యీ ప్రాంతానికి ఒక Co-ordinated Act వస్తుంది Sugarcane cess విషయం చూడండి అక్కడ ఒక రకంగాను, యిక్కడ ఒకరకంగాను ఉండేవది ఇప్పుడు బరాబరి (సరిసమానం) అయినది Sales Tax Act బరాబరి అయినది Motor Spirits Act బరాబరి అయినది Entertainment tax Act బరాబరి కాబోతున్నది ఈ విధంగా అన్ని చట్టాలూ బరాబరి అయిపోతున్నాయి ఇట్లా సమన్వయం చేసుకుంటేమంచిది అక్కడి requirements వేరు ఇక్కడి requirements వేరే అంటే తెలంగాణాలో కూడా ఒక జిల్లాలోని స్థితిగతులు మరొక జిల్లాలోని స్థితిగతులు వేరువేరుగా ఉంటాయి గోదావరి జిల్లావారి requirements వేరుగానూ, కడప జిల్లావారి requirements వేరుగానూ ఉండవచ్చు కడప జిల్లాలోని ప్రజల requirements వేరుగా ఉండవచ్చు భద్రాచలంవారి requirements వేరుగా ఉండవచ్చును అయినప్పటికి కూడా క్రమక్రమంగా యీ Court Fees Act, Sales Tax Act మొదలైన వాటినన్నింటినీకూడా సమన్వయం చేసుకోవడం మంచిది కాని ఒక జిల్లాలోని

requirements, delta area లోను requirements అనే మాట ఉండడానికి వీలులేదు Motor vehicle Taxation లో కూడా గోదావరి ప్రాంతంలో ఎంత ఉన్నదో, కడప జిల్లాలోనూ అంతే ఉన్నది కడప లో ఉన్నట్లే, వెంకటాపురంలోనూ, భద్రాచలంలోనూ — అన్నిచోట్లా ఉన్నది Agency area గాని, రాయలసీమ ప్రాంతంగాని, శ్రీకాకుళం ప్రాంతంగాని — — అన్ని చోట్లా ఒకటిగానే ఉన్నది ఇందులో ప్రభుత్వం తొందర చేస్తున్నదేమీ—లేదు Co ordinated Act వస్తే మంచిది ఇక్కడకూ అక్కడకూ అట్టే తేడాలేదు కాబట్టి సలువంగా యిక్కడి Act ను repeal చేసి ఆ Act ను అనుకరించడానికి వీలవుతుందను కొన్నాము అదీగాక, యీ సంవత్సరం April నుండి December నెల ఆఖరు వరకు (యీ 9 నెలలలో) ఆంధ్రలో litigation వ్యవహారంపై Judicial Stamps మీద రు 45,59,000 లు వచ్చింది తెలంగాణాలో రు 5,53,000 లు మాత్రమే వచ్చినది దీనినిబట్టి ఆంధ్రలో litigation ఎక్కువ తెలంగాణాలో చాలా తక్కువ వున్నట్లు తెలుస్తున్నది తక్కువగా వుండడం సంతోషించవలసిన విషయమే వారిలో ఏదైనా తగవులువస్తే కోర్టులకు పోకుండా పెద్దమనుషుల ద్వారా తీర్పుచేసుకుంటూ ఉంటారు వారి Litigant people కారు సంతోషమే ఈ Act pass అయినా కూడాకొంచము ఉపర్ దర్జాలో ఉన్న వాంమీద ఎక్కువ పడుతుందకాని, క్రిందివారిమీద ఎక్కువగా పడదు కాబట్టి యీ బిల్లును సెలెక్టు కమిటీకి పంపించవలసిన అవసరంలేదని నేను అభిప్రాయపడుతున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) —అధ్యక్షా! గోపాలరెడ్డిగారు "ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించినా నష్టంలేద" నే అభిప్రాయం తెలుపుతారేమోనని అనుకొన్నాను రామకృష్ణరాజుగారు, ఎక్బోటేగారు, కాంగ్రెసు పార్టీలోని యిక్కడ వారందరుకూడా దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతున్నారు వీరంతా మాటవరుసకు కోరలేదు రామకృష్ణరాజుగారు ఒక ప్రత్యేకమైన విషయంకూడ తెచ్చారు Market value మీద ఉండాలా, శిస్తుమీద వుండాలా అనే point తీసుకువచ్చారు ఆ విషయాన్ని decide చేసుకోకుండా "మాకు దీనివల్ల ఆదాయం పెరిగేదిలేదు, ఇక్కడ litigation చాలా తక్కువగా ఉన్నది" అని చెప్పడం సరియైన సమాధానం ఎట్లా అవుతుందో నాకు అర్థంకావడంలేదు ఈ విధంగా ఒక Legal Issue ను quote చేశారు దీనిని decide చేయాలి గతంలో, మన శాసనసభలోని వకీల్లు అంతాచేరి సెలక్టు కమిటీలో నిర్ణయించిన మాట వాస్తవమే అప్పుడుకూడా కొద్దిగా బేధాభిప్రాయాలు వచ్చిన విషయం మనందరికి తెలిసినదే అందువల్ల యిక్కడ వుంటే lawyers యొక్క అభిప్రాయాలుకూడా తెలుసుకొనే నిమిత్తం దీనిని సెలక్టు కమిటీకి ఎందువల్ల పంపకూడదో నాకు అర్థంకావడంలేదు ఎంతో time కూడా అక్కడ లేదు, రెండు, మూడు రోజులలో పూర్తిచేసే అవకాశం ఉన్నది ముఖ్యంగా ఒకబలమైన సెక్షను — — యీ ప్రాంతంనుంచివచ్చిన వారంతాకూడా దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతుంటే ఎందుకు నిరాకరిస్తున్నారో నాకు బోధపడడంలేదు ఇందులో technical points కూడా

[illegible] Writ [illegible] 100 రూ – వుండాలా, అంతకన్న తక్కు [illegible] ఎక్కువగా ఉన్నవాటిని తగ్గిం[illegible] ఈ విషయాలన్నీ ఆలోచించడము సభ్యులకు కూడా [illegible] ఎందువల్ల కష్టడంలోదో నాకు అర్థం కావడం లేదు [illegible] చెప్పిన విధంగా దీనిని సెలక్టు కమిటీకి పంపించా[illegible] కోరుతున్నాను

[illegible] రెడ్డి నాయుడు —అధ్యక్షా! ఈ Court Fees Act సాధారణంగా Lawyers [illegible] 5, 6 మాసాలకిర్తమే దీనిని గెజిట్ లో [illegible] advocates, pleaders అంతా Gazette [illegible]

[illegible] — Public opinion మాటకాదు, సెలక్టు కమిటీకి పంపించే [illegible]

శ్రీ కె. వి. వెంకటరెడ్డి నాయుడు —1956 వ సం లో కర్నూలులో వుండగా లాయర్సు అంతా సెలక్టు కమిటీకూ [illegible] Act publish చేయడం జరిగింది అందువల్ల యిప్పుడు దీనిని సెలక్టు కమిటీకిగాని, ప్రజాభిప్రాయానికిగాని పంపించవలసిన అవసరంలేదు [illegible] పరిశీలనచేసి Act తీసుకువచ్చారుకాబట్టి సెలక్టు కమిటీకి పంపించ[illegible] మనవిచేస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —రామకృష్ణరాజుగారు raise చేసిన point విషయం [illegible] శిస్తుమీద వేయాలా లేకపోతే Market value మీద [illegible]?

శ్రీ కె. వి. వెంకటరెడ్డి నాయుడు — Andhra Act లో ఎలావుందో అలాగే వేస్తారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —ఆంధ్ర ఆక్టులో యిబ్బందులున్నాయంటున్నారు

శ్రీ కె. వి. వెంకటరెడ్డి నాయుడు —ఏమీ యిబ్బందిలేదు జరుగుతోంది

శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు —అధ్యక్షా! గోపాలరెడ్డిగారు అక్కడకూ యిక్కడకూ తేడా లేదని చెప్పారు సెలక్టు కమిటీలో రెండు ప్రాంతాల వారూ ఉంటారు కాబట్టి వారూ యిదే ఒప్పుకుంటారు. అయితే దీనిని సెలక్టు కమిటీకి పంపడానికి ఆక్షేపణ చెయుతున్నారెందుకు? సెలక్టు కమిటీకి పంపినట్లయితే రెండు రోజులలో అందరూ ఒప్పుకొని సమ్మతంగా చేసుకోవచ్చు దానిని [illegible] అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

డాక్టర్ బి. గోపాలరెడ్డి —చాలా పార్టీలవారు, చాలా దినాలుగా సెలక్టు కమిటీలో ఆలోచించి [illegible] బిల్లు యిది [illegible] రామకృష్ణరాజుగారు చెప్పిన point కూడా అప్పుడు వచ్చింది Cabinet లో నూవచ్చింది కాబట్టి, ఇక్కడకూడా అమలు

లోనికవస్తే యిక్కడితజుర్బా, అక్కడ తజుర్బా అంతాకల్పుకొని 5,6 నెలలు అయిన తరవాత మళ్ళీ ఫైసల చేసుకోవచ్చు ఇక్కడ వారికికూడా కొంతకాలం అనుభవం అయితేనంచిది కొంత కాలం తరువాత యిద్దరి అనుభవాలు సమన్వయంచేసికొని కావాలంటే సెలక్టు కమిటీకపంపి మార్పు చేసుకోవచ్చు ఇదే ఆఖరు నిర్ణయం ఇదే 20వ శతాబ్దంలంతా శాశ్వతంగా ఉండాలని ఎవ్వరూ చెప్పడంలేదు కాబట్టి యిక్కడకలిగే అనుభవాలను కూడాతీసికొని అక్టోబరులోనో నవంబరులోనో మార్పులు చేసుకోవచ్చు

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు —మా అనుభవమే చాలునని తోస్తున్నది మా అనుభవమే వారి అనుభవం

మిస్టర్ స్పీకర్ —కొంతకాలంఅయిన తరువాతమళ్లా ఆలోచించవచ్చునన్నార

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మన చట్టానికి ' last word ' అనేది లేదనిచెప్పారు అది నిజమే రోజు రోజుకూ amendments తీసుకు వస్తూంటావం ఈవేళ చట్టాన్ని pass చేసి రేపే సవరణలుతీసుకువచ్చే సంఘటనలు కూడా ఉన్నాయి కాని యీనాడు మనం శాసనం చేయబోయేముందు ఒక బలమైన సెక్షను తెలంగాణా ప్రాంతంవారంతా 'సెలక్టు కమిటీకి పంపించండి, ఆలోచిద్దావం' అని కోరుతూంటే ఆ చిన్నకోరికను మంత్రిగారు ఎందువల్ల తిరస్కరిస్తున్నారో నాకు అర్థంకావడంలేదు

Mr Speaker The question is

"That the Bill be circulated for the purpose of eliciting public opinion

The motion was negatived

Mr Speaker The question is

"That the Bill be referred to a Select Committee"

The motion was negatived

Sri Pillalamarri Venkateswarlu —I demand a division, Sir

The House then divided

Ayes 40   Noes 63.

The motion was negatived

Mr Speaker The question is

"That the Bill be taken into consideration at once"

The motion was adopted

Clause 2

Mr Speaker The question is

That Clause 2 stand part of the Bill

The motion was adopted

Clause 2 was added to the Bill

Clause 3

Mr Speaker —The question is

That Clause 3 stand part of the Bill

The motion was adopted

Clause 3 was added to the Bill

Clause 4

Mr Speaker —The question is

That Clause 4 stand part of the Bill

The motion was adopted

Clause 4 was added to the Bill

Clause 5

Mr Speaker —The question is

That Clause 5 stand part of the Bill

The motion was adopted

Clause 5 was added to the Bill

Clause 6

**Sri Baswa Maniah* Sir, I beg to move

"In sub-clause, (1) of clause 6, for the words 'are hereby repealed', substitute the words and figures "shall be repealed after the year 1963 ""

అధ్యక్షా! ఈ బిల్లులో రద్దులను, మినహాయింపులను, దఖాలమూల్య నిర్ధారణ అధికార క్షేత్ర నియమిత చట్టం 1318 ఫసలీ 4వ హైదరాబాదు చట్టం, హైదరాబాదు కోర్టు ఫీజు చట్టం, 1324 ఫసలీ 6వ హైదరాబాదు చట్టం యిందు మూలముగా రద్దు చేయ బడినవని ప్రభుత్వం బిల్లు 6వ క్లాజుయొక్క భావన, అందులో 1963 నుంచి రద్దు కావాలని ఒక సవరణ పెట్టబడినది ప్రజాభిప్రాయానికి యీ బిల్లును పంపడానికి ఒప్పుకోకపోయినా, సెలెక్టు కమిటీకి పంపడానికి ఒప్పుకోకపోయినా యీ సవరణపైనా ఒప్పుకోవాలని శ్రీ గోపాలరెడ్డిగారిని కోరుతున్నాను వారు 'అదిలేజహాంగీర్' అనే పుస్తకాన్ని చదవాలనికూడా కోరుతున్నాన

డాక్టర్ బి గోపాలరెడ్డి —ఒక కాపీ పంపించమనండి

మిస్టర్ స్పీకర్ —రెండో clause పాసయిన తరువాత యిదిరాదు రెండో క్లాజులో

"The Andhra Court fees and Suits Valuation Act, 1956 (Andhra Act VII of 1956) (hereinafter referred to as the principal Act) is hereby extended to, and shall be in force, in the territories specified in sub section (1) of section 3 of the States Reorganisation Act, 1956 (Central Act 37 of 1956) (hereainafter referred to as the transferred territories"

అని వుంది కనుక యీ సవరణ సవ్యము కాదని నిర్ణయిస్తున్నాను I am ruling it out of order

The question is

That Clause 6 stand part of the Bill

The motion was adopted

Clause 6 was added to the Bill

Sri Vavilala Gopalakrishnayya Sir, I beg to move

"7 Stamp duty for the registration of societies under Indian Societies Registration Act (Central,) 1860 be Rs 5

7వ క్లాజుగా Stamps duty for the registration o societies under Indian Societies Registration Act (Central), 1886 అని వుంది అది 1860వ సంవత్సరం అని వుండాలి Registration fee అయిదు రూపాయలు చేయాలని నా సవరణ ఇది పెత్తం Act ను తెలంగాణాకు extend చేస్తున్న బిల్లు ఇదివరకు ముట్టుకోని అంశం, Societies Registration tAct 1860లో వరాడవ Clause లో "There shall be paid to the Registrar for every such registration, a fee of Rs 50 or such smaller fee as the State Government, may from time to time, direct, and all fees so paid shall be accounted for to he State Government." అని వుంది

Societies Registration Act భారత ప్రభుత్వానిదే అయినప్పటికీ దానికి సంబంధి - రిజిస్ట్రేషను ఫీజు నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నది 'To what extent it applies' ? అనే అంశం మీద యిట్లా వ్రాసివుంది

"The following Societies may be registered under this Act Charitable Societies, the Military Orphan Funds or Societies established at the several Presidencies of India, Societies established for the promotion of science, literature or the fine arts, for instructuion, the diffusion or useful knowledge, the foundation or maintenance of libraries or reading rooms for general use among the members or open to the public or public museums and galleries and paintings and other works of art, collections of natural history, mechanical and specific inventions of instruments and designs"

దీనికి సంబంధించిన Societies ఏవయితే వున్నాయో అవన్నీ register కావాలనేది ప్రభుత్వపు ఆదర్శము వాటికిగాని ప్రభుత్వము సహాయం చేయదు ఇక గ్రంథాలయాల దగ్గరకు వచ్చుటప్పటికల్లా ప్రభుత్వం సహాయం యిచ్చేది 50 రూపాయలైతే యీ Act ప్రకారం 50 రూపాయలుపెట్టి రిజిస్టరుచేస్తే చివరకు 15 రూపాయలు వస్తుందో, 18 రూపాయలు వస్తుందో తెలియదు ఈ రిజిస్ట్రేషను రుసుము ఎక్కువయినదనీ, దాన్ని తగ్గించమని ఒకటి రెండు చోట్ల గవర్నరుగార్ని అర్థిస్తే ఫలానా లైబ్రరీలు 3 రూపాయలు రుసుము చెల్లించవచ్చునని చెప్పినారు మనకు ప్లానింగు వచ్చినతరువాత స్థానికాభివృద్ధి పనులు చేస్తున్నాం ఎవరైనా sponsors రిజిస్టరుకాబడిన సంస్థలై వుండాలంటున్నారు దీని క్రింద రిజిస్టరుచేయాలి చిన్న చిన్న గ్రంథాలయాలను నిర్మించాలంటే 400 రూపాయలు ప్రభుత్వం సహాయం చేసేదానికి 60 రూపాయలు రుసుము కట్టవలసివస్తుంది ఈ 50 రూపాయల రుసుమును 5 రూపాయలకు తగ్గిస్తే ఆంధ్రలోనూ, తెలంగాణాలోనూ వున్న అనేక గ్రంథాలయాలను Recognised bodies లేక *Bonafide institutions* గావుంచడానికి వీలుంటుంది ఈ 50 రూపాయల రుసుము కేంద్ర ప్రభుత్వానిది కాని నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిది కాకుండా రాష్ట్ర ప్రభుత్వానిది రాష్ట్ర ప్రభుత్వం మరొకవిధంగా యింతవరకూ యేమీ చెప్పలేదు 5 రూపాయలని నిర్ణయిస్తే చాలా బాగుంటుంది ఆర్థికంగా ఎట్లావున్నా వైజ్ఞానికంగా సహాయంచేస్తుంది కాబట్టి శ్రీ గోపాలరెడ్డిగారున్నూ, వైజ్ఞానికంగా చేసిన సహాయం ఫలితంగా న్యాయానికి సహాయంచేస్తుందికనుక శ్రీ వెంకటరెడ్డినాయుడుగారున్నూ యీ సవరణను అంగీకరిస్తారని ఆశిస్తున్నాను

మిస్టర్ స్పీకర్ —దస్తావేజులు రిజిస్టరు చేయటం వేరే సంగతి ఇది దావాలు, రిట్సు వేయటానికి సంబంధించిన విషయం వీటికి జుడిషియల్ స్టాంపు ఎంతవుండాలి అనే దానికి ఆంధ్రలో ఎంతవున్నదో అంత అని వారు జవాబు చెపుతున్నారు 'Stamp duty for the registration of Societies' కు ఎంత stamp duty

పెట్టాలి? ఎంతకు రిజిష్టరు చేయాలి? అనేది సబ్-రిజిష్ట్రారుకు సంబంధించిన వ్యవహారం అది కోర్టుకు సంబంధించినది కాదు అందువల్ల అది దీని క్రిందకు రాదు కనుక నేను దానిని over-rule చేస్తున్నాను

Mr Speaker The question is

That Clause 7 stand part of the Bill

The motion was adopted

Clause 7 was added to the Bill

Clause 1

Sri G Venkata Reddy Naidu Sir I beg to move

In clause 1 for the figures '1957' substitute the figures '1958'

Mr Speaker Motion moved

(pause)

Mr Speaker The question is

In Clause 1 for the figures '1957' substitute the figures '1958'

The motion was adopted

Mr Speaker The question is

"That Clause 1, as amended, stand part of the Bill"

The motion was adopted

Clause 1, as amended, was added to the Bill

Sri G Venkata Reddy Naidu Sir, I beg to move

"In the enacting formula, for the words 'Eight, Year' substitute the words 'Ninth Year'"

Mr Speaker Motion moved

(pause)

Mr Speaker The question is

"In the enacting formula for the words 'Eighth Year substitute the words 'Ninth Year'"

The motion was adopted

Mr Speaker The question is

"That the preamble and the enacting formula as amended stand part of the Bill"

The motion was adopted

The preamble and the enacting formula as amended were added to the Bill

Sri G Venkata Reddy Naidu Sir, I beg to move

"That the Andhra Court fees and Suits Valuation (Andhra Pradesh Amendment) Bill as amended be passed into law"

Mr Speaker Motion moved

Sri Gopal Rao Ekbote The Finance Minister has read out comparative statement and probably he read out O S currencies of stamp as shown in the comparative table column 2 and pleaded that they are I G currencies As for as my knowledg goes, it is O S Currency and not I G

Dr B Gopala Reddi I am sorry for the mistake It is put down as I G It is O S and not I G

Mr Speaker But does it make much difference?

Dr B Gopala Reddi Not much, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా! ఇప్పుడు ఈ బిల్లు మూడవ రీడింగ్‌వరకు వచ్చింది **Adoption** అని ఒకదానికొకటి అన్వయిస్తున్నారు ఒక్క **sub-clause** లోటి మొత్తం అంతటిని మారుస్తున్నారు ఇదేవిధంగా హైదరాబాద్ టెనన్సీ బిల్లుకూడా ఆంధ్ర ప్రాంతానికి అనువర్తించేటట్లు చేస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను అది చేయనప్పుడు ఇది చేయుటం న్యాయంకాదని, బలంవుంది కదా అనే అభిప్రాయంతోనే ఆలా చేయగల్గుతున్నారని మంత్రిగారికి తెలియజేస్తున్నాను "లిటిగేషన్" తగ్గించాలని మన మంత్రి గారు చెప్పారు లిటిగేషన్సులో రెండు రకాలున్నాయి పని పెట్టుకొని ఏదో చేద్దాం అని అనుకొని కోర్టుకు వెళ్ళేవారు కొందరున్నారు ఎగ్జిక్యూటివ్ **order** లో ఇష్టం వచ్చినట్లు వ్రాస్తే మరో శరణ్యం లేక కోర్టుకు పోయేవారు కొందరున్నారు కాన్‌స్టిట్యూషన్ మనకు కొన్ని హక్కులను ఇచ్చింది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఎక్కువగా పన్నువేసే విధానము కాన్‌స్టిట్యూషన్ మనకు ఇచ్చిన హక్కును, అవకాశమును మరో విధముగా ఉపయోగించుకోవటమే అవుతుంది ఇది న్యాయంకాదు "రిట్" కు సంబంధించిన వాటితో ఇచ్చిన ప్రొవిజన్సుక

దీని కూడా కాన్‌స్టిట్యూషన్‌లో ఇచ్చినట్లయితే ఎంతో బాగుండేది అది ఇవ్వకపోవటం వల్లనే ఇటువంటి ప్రమాదం ఏర్పడుతోంది రాష్ట్ర ప్రభుత్వము ఇటువంటి దుర్వినియోగానికి దారితీస్తాయని తెలిసివుంటే ఆనాడు రాజ్యాంగమును తయారు చేసినవారు జాగ్రత్త పడివుండేవారు వారు ఉదాహరణగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన స్వాతంత్ర్యము ప్రజల కొరకు పూర్తిగా ఉపయోగ పరుస్తారని మన్నించుతారని వారు అనుకున్నారు కాని ఆ సౌకర్యమును హ్రస్వ దృష్టితో చూస్తారని వారు అనుకొని వుండలేదు కాని ఈనాడు మన ప్రభుత్వము హ్రస్వ దృష్టితోనే చూస్తున్నదని చెప్పక తప్పదు ఆంధ్రరాష్ట్రంలో పన్ను మొత్తం లభించలేదు లయము జరిపే ముందు ఏ యాక్టు క్రింద కు ఏదెవస్తుందో చెప్పమని ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పటినుండి మేము అడుగుతున్నాము ఆ యాక్టు పేటి పేటికి వర్తిస్తుంది? ఆ యాక్టును మాకు అందిస్తారా అని ఎన్నిసార్లు అడిగినప్పటికి మంత్రిగారు జవాబు చెప్పరు పుస్తకాలు అచ్చువేస్తే డబ్బు ఖర్చు లవుతుంది కనుక పాత యాక్టులను అచ్చు వేయించలేమని మంత్రిగారు అంటారు అసలు Laws ఏమిటో తెలుసుకోవటానికి వీటిని చూడవలసిన అవసరం వున్నది ప్రజాస్వామికములో ఎగ్జిక్యూటివ్ అధికారులు మీద పడవప్పుడు రక్షించుకోటానికి ప్రజలకు కొద్ది హక్కులున్నాయి లవి ప్రధానంగా జ్యుడిషరీ, లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ వచ్చి ప్రజలపై encroach అయినప్పుడు రావలసినది జ్యుడిషరీ ఒక్కటే ఆ జ్యుడిషరీకి పోవటానికి అనేక ప్రతిబంధకాలను ఈ ప్రభుత్వము కలిగిస్తున్నది ఎక్కడికి వెళ్ళాలన్నా డబ్బు ఉన్నవాడే వెళ్ళాలి న్యాయంకూడా డబ్బు వున్నవాడికే కల్గిస్తున్నారు డబ్బు లేనివాడికి న్యాయంలేదనే చెప్పే విధానం అన్యాయమైనది అది ప్రజాస్వామ్య విధానానికి చాలా అభ్యంతరమైనదని దానిని అరికట్టక తప్పదని నేను చెబుతున్నాను సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ప్రారంభోత్సవంచేసే మొన్న మన హైకోర్టు ఛీఫ్‌జస్టిస్ శ్రీ కోకా సుబ్బారావుగారు లిటిగేషన్ తప్పుకాదని చెప్పారు ఒక sentence బాగాలేదని మేము అంటే "మీకు అనుమానం ఉంటే సుప్రీంకోర్టుకు వెళ్ళి తెలుసుకోండి" అని మొన్న గోపాలరెడ్డిగారు చెప్పారు మా కాళ్ళను గట్టిగా కట్టివేసి, వెళ్ళమని చెప్పారు "మాకు ప్లీడర్లు వున్నారు, మాకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వున్నాడు, ప్రజలనుండి వచ్చిన డబ్బు వుంది మావద్ద వున్నంత డబ్బు వుంటే మీరు సుప్రీంకోర్టు వరకు వెళ్ళండి" అని వారు అంటున్నారు అన్నమాట న్యాయ సిద్ధాంతరీత్యా bonafide గారి, వున్నప్పుడు "ఈ కోర్టుకు వెళ్ళండి అయ్యేడబ్బు మేమిస్తాం అది నిజం కాకపోతే మీరు ఇచ్చుకోండి" అనే ప్రొవిజిషన్ ప్రభుత్వం వారు పెడితే మేము ఎన్ని రిట్సు వేస్తామో తెలుస్తుంది అటువంటి అవకాశం మనకు లేకుండా చేయటం అన్యాయం కేంద్రం ఇచ్చిన constitutional అధికారాన్ని రాష్ట్రం కాజేయటం అన్యాయం మొత్తం intergation వల్ల జరిగే ఫలితాలు ఆలోచించటానికి ఒక కమిటీని వేయటానికి వెంటనే ప్రభుత్వం పూనుకోవాలి ప్రజలకు ఏ ఇబ్బంది కలుగకుండా వారి హక్కులను స్వేచ్ఛగా ఉపయోగించుకోటానికి వాక్‌స్వాతంత్ర్యాన్ని, సభా స్వాతంత్ర్యాన్ని, అన్నిటిని అములులో పెట్టటానికి ఈ బిల్లు ఉపయోగ పడేటట్లు చేయాలని, ప్రతి విషయమునకు డబ్బు, డబ్బు అని అడ్డు వేయవద్దని ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేస్తూ, ఈ బిల్లును సక్రమంగా నడిపే విధానం ఆలోచించమని మంత్రిగారికి వనవి చేస్తున్నాను

[illegible] అధ్యక్షా! ఇప్పుడు ఈ బిల్లు తెచ్చిన సందర్భంలోనే మన [illegible] రిట్సు తగ్గించడానికి ఏమి ఆలోచిస్తున్నాము అందువల్ల [illegible] ఏ రాష్ట్రంలోనూ, ఆఖరికి ప్రక్కనఉన్న [illegible] ఇంత [illegible] రిట్సు ఎందుకు ఎక్కువ వస్తున్నాయి? అని [illegible] ఫీజు ఎక్కువ, పెడితే రిట్సు సంఖ్య తగ్గిపోతుందని అనుకోకూడదు [illegible], హైకోర్టుకు, హైదరాబాదుకువచ్చి లాయర్లకు ఫీజు యిచ్చుకొంటూ రిటు వేసుకొనడం ప్రజలకు యిష్టంకాదు ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగస్తులు అనేక విషయాలలో ఇంటర్ ఫియరు [illegible] సరిగా ఆర్డర్సు యివ్వక, లప్పుడప్పుడు చట్టాలు, చూడకుండా ప్యాసు చేసినందువల్లనే ఈ రిట్సు అధికంగా వస్తున్నాయి దీనికి అనేక ఉదాహరణలు ఉన్నట్టు, ప్రభుత్వానికి [illegible] అటువంటి ప్రభుత్వ జోక్యమువల్ల గత్యంతరం లేక రిటు వేయవలసి వస్తున్నది అటువంటప్పుడు ఎంక్వయిరీ చేయడానికి, రికార్డు తెప్పించడానికి అవకాశం [illegible] ప్రభుత్వం [illegible] legal side ను ఆలోచించి సరిగా శాసనాలు చేసినట్లయితే తప్ప, డబ్బు ఎక్కువచేసినంత మాత్రాన రిట్సు తగ్గవు ఆంధ్రలో pending లో ఉన్నన్ని రిట్సు ఎక్కడాలేవని, మంత్రుల సమావేశాల్లో పేర్కొన్నారు మన Chief Justice గారు కూడాచెప్పినారు ఎట్లా అంటే, అట్లా Law ను చెప్పుకొంటూ వ్యవహరించడంచేత, ప్రభుత్వం యొక్క ఇంటర్ ఫియరెన్సువల్లనే ఈ రిట్సు ఎక్కువ అవుతున్నాయని మరొకసారి మనవి చేస్తున్నాను ఈ రిట్సు ద్వారా గవర్నమెంటును ఛాలెంజి చేస్తున్నప్పుడు గవర్నమెంటువారు హర్షించాలిగాని, రిట్సు వేయడానికి వీలు లేకుండా చేయకూడదు కాని దీనివల్ల ప్రభుత్వానికి ఏ నాలుగులక్షలో, మూడులక్షలో వస్తుంది అనుకొందాము కాని ప్రభుత్వానికి ఇతర లో ఎంతో నష్టం వస్తోంది దాని విషయం పట్టించుకోవడంలేదు గవర్నమెంటు, రిట్సును కాలయాపనలేకుండా త్వరగా dispose చేయడంలో శ్రద్ధ తీసుకోవడంలేదు ప్రభుత్వానికి ఆదాయమే ప్రధానం అయితే అనేక విధాలుగా ప్రభుత్వానికి వస్తున్న నష్టాలను తగ్గించుకోవచ్చు 1947 వ సంవత్సరంలో ఎస్టేట్సు, ప్రభుత్వ స్వాధీనం అయినప్పటికీ, యిప్పటికీ వెంకటగిరి రాజాగారి వంటివారు అడవులను అనుభవిస్తూనే ఉన్నారు ఈ విధంగా, యింకా అనేక విధాలుగా ప్రభుత్వం income పోగొట్టుకొంటోంది ఇక న్యాయస్థానాలలో అయినా, న్యాయం కుగడానికి వీలులేకుండా ఈ రిట్సు వేసుకోడానికి వీలులేకుండా చేస్తున్నారు ఇకముందు అయినా కన్సాలిడేటు ఆక్టు, చేసేటప్పుడు యిటువంటి వన్నీ ఆలోచించాలని చెప్పుతున్నాను దాదాపు రోజూ రెండువేలు మంది అయినా హైకోర్టుకు వస్తూంటారు వారికి కనీసపు సదుపాయాలు అయినా చేస్తారని తలుస్తాను అయిదారు వందల మంది లాయర్సు ఉన్నారు వారికి కూర్చోడానికి అయినా సౌకర్యంలేదని కంప్లెయింట్సు చేస్తున్నారు ఈ రిట్సు ఎన్నో pending గా ఉన్నాయి అదనపు జడ్జిలను నియమించుకొనడానికి మనకు ప్రొవిజన్ ఉంది కాని అలాంటిది జరుగడంలేదు ఇక judiciary ని executive ను వేర్రే చేస్తామని చెప్పడమే implement చేయడంలేదు అనేక సందర్భాలలో executive officers వారికి అనుకూలంగా ఉన్నవారి మాటలలో ఏ 107 శక్షన్ క్రిందో, 108 శక్షన్ క్రిందో

కసులు పెట్టడం జరుగుతూ ఉన్నది ఇటువంటి విషయాలన్ని రెండు Acts ఎంకీలకలాs వచ్చినప్పుడు పబ్లిక్ కన్వీనియన్సును దృష్టిలోపెట్టుకొని చెయ్యాలని కోరుతున్నా.

శ్రీ యన్ వెంకయ్య (అద్దంకి) —అధ్యక్షా, న్యాయము చౌకగా పొందటానికి అవకాశం ఉన్నప్పుడు ప్రజలు, ప్రభుత్వం చేసిన చట్టాలను ఉపయోగించుకొని దానికవకాశం వుంటుంది అప్పుడే ప్రాథమిక హక్కులకు రక్షణ వుంటుంది మనము న్యాయము చౌకగా ఉండలేని స్థితిలో వున్నము పోనీ దానిని త్వరగా తేల్చడానికి అయినా ప్రయత్నం వెయవలసి వున్నది ప్రజలకు కోర్టులంటే విసుగు పుడుతున్నది ప్రభుత్వం మీదకూడా ఎలాంటి వ్యతిరేక భావాలు ఉత్పన్నం అవుతవో వివరింపవలసిన పని లేదు న్యాయ స్థాపనకు కోర్టులు అదనంగా జడ్జీలను నియమించి అయినా సరే, సకాలంలో న్యాయాన్ని అందజేయటకు పూనుకోవాలి ఇప్పుడు కోర్టులు చుట్టూ తిరగలేక ప్రజలు విసుగెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం న్యాయాన్ని త్వరగా తేల్చడానికి అవసరమైన Rules రూపొందించడానికి, తగిన సవరణలను చేయడానికి త్వరలో ప్రయత్నం చేయగలదని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ బసవ మానయ్య —అధ్యక్షా! గౌరవనీయులైన గ్రంధి వెంకటరెడ్డినాయుడుగారు తెచ్చినటువంటి ఈ కోర్టు ఫీజు అక్టును, తెలంగాణాపైన మోపదలచిన బిల్లును శ్రీ గోపాలరెడ్డి గారు చిరునవ్వుతో మకరిపట్టుచేసి సెగ్గించారు

డాక్టర్ బి గోపాలరెడ్డి —భల్లూకంపట్టా ?

మిస్టర్ స్పీకర్ —గజేంద్రమోక్షం మాట్లాడుతున్నారా ?

శ్రీ బసవ మానయ్య —ఏదో శ్రీవారు ఒప్పుకున్నారు, దానిని నేను పేర్కొంటున్నాను ఏ పట్టయినా ఒక అవాంఛనే పట్టుకొన్నారు ఐతే ప్రపంచంలో న్యాయశాఖకు మహత్తరమైన విలువ వుంది ఈ ప్రజా ప్రభుత్వాల కాలంలో, ముఖ్యంగా పార్టీ ప్రభుత్వాల కాలంలో, న్యాయస్థానాలకు విలువ యింకా ఎక్కువని విజ్ఞానవంతులంతా అంటున్నారు Munsiffs మొదలు High Court Judges, Supreme Court Judges వరకు అంతాకూడా ప్రభుత్వానికి, పార్టీకి సంబంధం లేకుండావారికి ప్రత్యేకంగా ఒక శాఖ ఉంటుంది ఆయితే అందరు కూడా అక్కడ ఎక్కువ న్యాయం లభిస్తుందనే విశ్వాసంతో వుంటారు ఈ తీరుగా Court Fees ఎక్కువ చేయడంకంటే కొన్నిపందల సంవత్సరాలనుండి హైదరాబాదు ప్రభుత్వము ఉండగా తెలంగాణా ప్రాంతంలో ఉండే తక్కువ పన్నులను గౌరవ మంత్రిగారు అంగీకరించాలి శ్రీ గోపాలరావు ఎక్బోటే, వాసుదేవనాయక్‌గార్లు ఈ విషయాలను విశదీకరించారు ఎప్పుడైతే ఈ సమన్వయం చేయడం వచ్చిందో అప్పుడు ఈ బిల్లు విషయాన్ని లోగడ మద్రాసు ప్రభుత్వంలో ఒక కమిటీ ద్వారా విచారించడం జరిగిందని, అందులో అందరు లాయర్లే వుండిరని చెబుతున్నారు ఆయితే ఈ హైదరాబాదుకు, లోగడ ఎప్పుడో Madras లో జరిగిన కమిటీకి సంబంధ మేమిటి, ఇక్కడి పరిస్థితులను గురించి ఆలోచించాలి కాని అది ఇక్కడి విషయంకాదు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చింది న్యాయాన్ని గురించి, Fees ను గురించి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకోవచ్చు ఆ Fees ఒక్క అణా లేక ఒక్క నయా

పైన పెట్టవచ్చు ఒకలక్ష రూపాయలు పెట్టవచ్చు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఒక Fundamental right ప్రసాదించింది దానిని ఈ బిల్లు ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పైకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నాయి కాని పురాతనమైన విషయాలను చూసిన, అది జహాంగీర్ అనే ఆయన కాలంలో ఒక జంజీర్ (గొలుసు) వుండేది ఆయన కోటలో —దాన్ని లాగినవారికి దమ్మిడీ ఖర్చు లేకుండా వారు న్యాయం ఇచ్చేవారు హైదరాబాదు నవాబు గారే కావచ్చు, ఒహూశాః అదే సూత్రాలమీద, ఇక్కడ executings మొదలైన వాటిల్లో ఒక్క అణా Stamp duty పెట్టారు

*డాక్టర్ బి గోపాలరెడ్డి —మా ఇంటిదగ్గరకూడాజన్‌జీర్ లాగవచ్చునండి మీరుకావలిస్తే దమ్మిడీ యివ్వకుండా

మిస్టర్ స్పీకర్ —అయితే law పైకి రాదుకదా?

శ్రీ బసవమానయ్య —ఆ జన్‌జీర్‌లు ఏదో మేము చూడలేదు

మిస్టర్ స్పీకర్ —కావాలంటే దానిని పెద్దది చేయమంటారా? సరే

శ్రీ బసవ మానయ్య —ప్రజలకు న్యాయం చాలా అవసరం న్యాయాన్ని గురించి ప్రభుత్వం ఎప్పుడూ కూడా విశాలమైన దృష్టితో వుండడం చాలా అవసరం ఈ 4, 5 నెలల్లోపలనే దానిని గురించి ఆలోచించి Amendments ద్వారా ఏదో చేయవచ్చుని శ్రీ గోపాలరెడ్డిగారు యిప్పుడే తెలిపారు దానికి తప్పక ప్రయత్నం చేసి ప్రజలకు సౌకర్యంగా వుండేటట్లు యీ బిల్లును Select Committee కు పంపాలి ఆ కమిటిలో తెలంగాణా M L A లకు ఒకటికి మూడువంతులు ప్రాతినిధ్యం వుండాలి అక్కడ కూడా ప్రభుత్వానికి ఎక్కువ బలంవుండి వీసిగి పోయిందంటే బాగుండదు ఒక ఉదారమైన దృష్టి వుండాలి పది విషయాలు చెప్పితే పదింటిని త్రోసివెయ్యడం కంటే అందులో ఒకటో, రెండో, మూడో అంగీకరించి ఒక విధమైన సహాయం కలయిక చూపాలి అక్కడనుంచి రెండడుగులు ఇక్కడనుంచి రెండడుగులు వేస్తేనే కలయిక సాధ్యం నిలబడి "నీవు ఇక్కడకు రాకపోతే రెండు దర్వాజాలు మాచేతుల్లోనే వున్నాయి" అంటే అది చాలా ఒత్తిడి చేసినట్లు అవుతుంది పిల్లి చెడ్డ విధంగా మాత్రం వుండ కూడదు దుర్వ్యవహారం పిల్లిని వెంబడిస్తే అది తిరగబడి కుక్క కళ్ళు తీయడానికికూడా వెనుకాడ పోదు, అదేవిధంగా నేను చెప్పేది ఏమిటంటే, మనిషికి ఎప్పుడు ఐతే కష్టం కలుగుతుందో అప్పుడు ఆతడేమి చెయ్యడానికి వెనుతీయడు విజ్ఞాన వంతులు యీ బిల్లును reconsider చెయ్యాలని కోరుతూ నేను ముగిస్తున్నాను

Mr Speaker The question is

"The Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Amdnement) Bill, 1957, as amended, be passed into law"

The motion was adopted

మిస్టర్ స్పీకర్ —సభను మళ్ళీరేపు మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేస్తున్నాను ఇదివరకు Business Committee లో అనుకున్నట్లు ఈ నెలాఖరుదాకా 2 గంటలనుంచి 7 గంటలవరకు March 1వ తేదీనుంచి ఉదయం 8 30 గంటలకు కలుసుకుందాము కానిప్పుడు మార్చాలంటే చాలామందికి ఇష్టం లేక పోవచ్చును గనుక ఆ విధంగానే రేపు 2 గంటలవరకు ఈ సభను వాయిదా వేస్తున్నాను

The House then adjourned till Two of the Clock on Saturday, the 22nd February 1958